# చాకలి పద్దు చదువుల భార్యకు లేఖ

రచన : శ్రీ అజంతా

అర్ధాంగి !

ఇంగ్లీషులో "Half knowledge is always dangerous" అనే సామెత వకటివుందిఅంటే "అర్ధజ్ఞానం ఎప్పుడూ అపాయమే" అని. ఇన్నాళ్ళు నీతో కాపురం చేసిన తరువాత నాకు ఒక మహత్తరమయిన అనుభవం కలిగింది. అది నా ఒక్కడికే కాదు నాతోబాటు కలిసి మెలిసి తిరుగుతున్న నా వాతావరణంలోని మిత్రబృందానికీ, నా ఆఫీసులో నాతోటివారికి, వాళ్ళకీ, వీళ్ళకీ యింకా అందరికీకూడా. జీవితంలో పెండ్లి అనేది చేసుకుంటే అచ్చమైన 'అజ్ఞాని'ని లేక 'విజ్ఞాని'ని. వికలాంగులైనా సరే. వితంతువువైనా సరే ! అప్పుడే జీవితంలో కొన్ని ఘట్టాలు అయినా సుఖం అనుభవిస్తాయి— ఘట్టాలేకాదు ఘట్టానికి, నాయికీ నాయకులైన మనం కూడా. నాకు నిన్ను పెండ్లి చేసుకోమని పెండ్లి పెద్దల ద్వారా రాయవారం వస్తే, నీవెంత వరకు చదుకొన్నావు అని అడిగా వారిని. అమ్మాయి ఉత్తరం ముక్క వ్రాస్తుంది. చక్కగ చదువుతుంది చాకలిపద్దు వేయడం వరకు చదువుకుంది" అని జవాబిచ్చారు. కాని యింతకు ఏ తరగతి వరకు చదివింది వారికే తెలియదు. పెండ్లి అయిన తరువాత నిన్ను అడిగితే అయిదువేళ్ళు చూపించావు. సెబాస్ బాగుంది. తీరామోసి యింటికి నేను లేనప్పుడు ఏదైనా పుత్తరం వస్తే (తెలుగులోనే) నేను ఆఫీసునుండి తిరిగి వచ్చి దానిలోని శుభం—అశుభం నేను చదివి చెప్పేవరకు తెలుసుకోలేవు. ఇంటివద్ద లేనప్పుడు చాకలివస్తే పద్దు వేయడంలో రెండు బట్టలు ఎక్కువైనా వ్రాస్తావు లేకపోతే రెండుబట్టలు తక్కువగానైనా పద్దు అప్పగించుకుంటావు. సరే యితర విషయాల్లోనా నీకు తెలియదు — నేను చెబితేవినవూ. ఎలాగు చావడం నీతో ! ! అందుకే అసలు తెలియని అజ్ఞానికైనా చెప్పవచ్చు; అన్ని తెలిసిన 'విజ్ఞాని'కి చెప్పనవసరం లేకుండా తెలుసు కుంటుంది. మాటలు చూస్తే నేను 'అర్ధాంగి' నంటావు — 'Better-Half' నంటావు నీవు 'Better-Half' కాదు స్వచ్ఛమైన 'Worst-Half'వు.

గృహలక్ష్మి !

నేను మీ 'గృహలక్ష్మి' నంటావు మాటాడితే. అబ్బబ్బ యీ సినిమాలు వచ్చి లేనిపోని పేర్లు నేర్పేశాయి మీకు ఇంతకి ఒక మాటకీ వ్యుత్పత్తి అర్థం తెలియదు. నీవు నిజంగా నాయింటికి గృహలక్ష్మివి. అయితే మనకి దరిద్రం ఎందుకు వుంటుంది? నీమొహంలో లక్ష్మి తాండవిస్తుందంటావు. కాని నిజానికి 'ఏడుపు' లేని క్షణం లేదు. వచ్చే జీతం చాలదు జీతం చాలదు అని తెచ్చిన జీతాన్ని వచ్చిన వారం రోజులకే కాజేసి అప్పు — అప్పు అంటావు. నీవు నిజంగా విజ్ఞానివి అయితే నెల మొదట్లో 'బడ్జెట్' వేసి రాబడికి సరిపోయేటట్టు ఖర్చులు నిర్ణయించుకొని, కానీ, అర్ధణా వెనుక వేసుకుంటే ముందు ముందుకి దేనికైనా పనికొస్తాయి. నీవు 'గృహలక్ష్మి'వి కాదు నిజమైన 'గ్రహాల లక్ష్మి'వి.

దేవత, ఇల్లాలు—

ఈ 'స్వర్గసీమ' అనే మనయింటికి నాకు నీవు 'దేవత' నంటావు. నిజంగా నీవు దేవతల్ని చూచివుంటే యింకా విర్రవీగి పోయేదానవు. దేవతలు ఎలాగుంటారో నీవు కలగని కూడా వుండవు. అధమం సినిమాల్లోచూచి యుంటావు ఏమో నకిలీ దేవతల్ని. పోనీ వాళ్ళలాగైన శుభ్రంగా Simple గ Beautiful గ అంటే 'సూక్ష్మంలో మోక్షం' లాగు ఒక పర్యాయం ముస్తాబుఅయి నాకు కనిపించలేదు. తొమ్మిది గజాలు చీర వుంటేగాని సింగారించడం కాదంటావు. చెన్న పట్టణంలో చూడు — నీవు కట్టే తొమ్మిది గజాల చీరని రెండు చీరలుగ ఉపయోగించి ఎంత చక్కగ డ్రస్సు చేసుకుంటారో, మళయాళీ ఆడవాళ్ళని చూడు. శుభ్రమైన మల్లెపువ్వు ల్లాంటి తెల్ల గుడ్డలలో ఎంతో చక్కగా. చూడడానికి విందుగ సింగారించు కుంటారు ఒంటిమీద ఒకనగ కూడ లేకుండా, నీకు పాతికకాసులు బంగారం వంటినిండావున్నా, ఎప్పుడు చూచినా 'చాల్లేము' అన్న ఏడ్పే పండుగ — పండుగకి వస్తువులు చేయించమని పోరు. నీవు నిజానికి 'దేవత'వు కావు. 'దెయ్యా'నివి. ఇల్లునుగులకచేసే 'డొలక'వు నీవు.

'సుమంగళి !'

నేను 'సుమంగళి'ని. ఈ సుమంగళిగ నేను నా జీవితాన్ని వనితాలోకంలో అత్యున్నతమైన స్థానాన్ని అలంకరించు కుంటానంటావు. కాని నీమెడలో అసలు 'మంగళ సూత్రమే' కనుపించదు. హిందూ స్త్రీకి వుండవలసిన

# చాకలి పద్దు చదువుల భార్యకు లేఖ

పసుపుత్రాడు అయినా కనుపించదు. 'ఏం' అంటే ఎందుకు లెస్తురు; ఈ చైను వుందిగదూ; ఇప్పుడు ఫేషన్ అంటావు నిర్భయంగా.

నీవు 'పల్లె పడుచు' వు అయినా బాగుండేది. నిన్ను నాకు కావలసిన రూపంలో తయారు చేసుకొని. విద్యా బుద్ధులు చెప్పించి నాతో జీవితంలో సహకరించే 'భార్య' అంటే 'భరించేది' గ శిల్పి లాగు రూపు రేఖలు అమర్చుకుండేవాణ్ణి.

పోనీ, 'పక్కయింటి అమ్మాయి' వి అయినా బాగుండేది. పెండ్లి చేసుకునే ముందు నీ రూపురేఖలు, నీగుణగణాలు, విద్యా బుద్ధులు. తెలివి తేటలు తెలుసు కొని యిష్టమైతే పెండ్లి చేసుకునేవాణ్ణి. లేకపోతే కండ్లతోచూచి చెవులతో ఆలకించి వదలి వేసేవాణ్ణి.

లేకపోతే 'మేనరికం' అయినా బాగుండేది. చిన్నప్పటినుంచీ నీతో ఆడుతూ, పాడుతూ నీ బుద్ధులతో, అలవాట్లతో లీనమై నిన్ను భయ భక్తులతో మెదిలే లాగు పెంచి యుండేవాణ్ణి.

నీవు 'రైతుబిడ్డ'వు అయివుంటే నీవు నా మాట విన్నావు వినలేదు అనే సమస్యే వుండేది కాదు మాట వినడం, వినక పోవడం అన్నద ఎక్కడ వస్తుందో తెలుసా? డబ్బు దగ్గర. నీవు 'రైతుబిడ్డ'వు అయితే డబ్బుకి లోటులేదు. అప్పుడు అజ్ఞాని విజ్ఞాని అనే సమస్యలు వాటంతటవే పరిష్కార మయి పోతాయి.


అధమం 'దాసిపిల్ల'వు అయి నాకు దాపరించినా నేను కండ్లకు హారతి అందుకున్నట్లు అందుకునే వాణ్ణి. 'దాసిపిల్ల'వు కావడం వల్ల నీ కోరికలు చాలాచిన్నవిగ హద్దుపద్దులలో వుంటాయి. సంసారాన్ని సూక్ష్మంగా సుఖవంతంగా చేసుకోవడం నిరాడంబరంగా బ్రతకటం తెలిసి వుండేవి.

ఆఖరుకు "మిస్సమ్మ"వు అయినా నిన్ను ఏస్కూలులో అయినా టీచరు పనికి ఎవరినో బ్రతిమాలి ఉద్యోగం యిప్పించి ఉండేవాణ్ణి. అప్పుడు మనకు రెండు వైపులా ఆదాయం ఆర్థికంగా చిక్కులు లేక పోవడం. నీవు "మిస్సమ్మ"వు అవడం మూలాన్ని నేను నీకు అన్ని విషయాలు అజ్ఞానికి బోధించేటట్టు బోధన అవసరం లేకుండా వుండడం; యింకా జీవితంలో క్రొత్త పంధాలు; యింకా ఎన్నో ఎన్నో సమస్యలు తీరిపోయి వుండేవి.

ఏది ఎలాగు వున్నా నీవు "ఆంధ్ర మహిళ"వు అన్న సంగతి మాత్రం మరచిపోవద్దు. ఆంధ్ర వనితలు అందాల బొమ్మలు వారు శరీర దారుఢ్యానికి, అవయవ సౌష్టవానికి, పాతివ్రత్యానికి, పతిపోషణకు పెట్టినపేరు. వీటిని పోషించుకుంటూ నీ భర్తకు వినయ విధేయతలతో జీవితంలో తోడునీడగ వుండి సారస్వతాన్ని, సంగీత నాట్య. చిత్ర కళలని. చేతిపనులను, శిశు పోషణకు ప్రాధాన్య మిచ్చావంటే నీ చాకలి పద్దుల చదువుకు చామంతిపుష్ప పసిడి వర్ణంగా నీ జీవితాన్ని మార్చుకో గలవు. ఇంతకీ మించి పోయినది ఏమిలేదు. యింకా నీకు చాలా భవిష్యత్ వుంది.

ఇట్లు

నీ ప్రియమైన ... ...



శ్రీనగర్ ప్రాంతాన్ని ఉన్నసరస్సులలో, చుట్టూ రామణీయకమైన ప్రకృతిశోభనుచూస్తూ, యాత్రికులు నౌకా విహారములు చేస్తుంటారు.